క్లుప్తంగా

శ్రీరామవరంలో జగనన్న ఇల్లు గృహప్రవేశం



గృహ లబ్ధిదారులకు నూతన వస్త్రాలను బహూకరించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: జగనన్న కాలనీల నిర్మాణం పేదలందరికీ వరమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం శ్రీరామవరంలో జగనన్న ఇల్లు యజమాని కొత్తపల్లి వినయ్ గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గృహ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి అభినందించారు. అన్ని జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆయన వెంట దెందులూరు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ నాయకులు కామిరెడ్డి బాలు ఉన్నారు.

కైకరంలో ప్రజాసంఘాల కార్యాలయం ప్రారంభం

ఉంగుటూరు: కై కరం గ్రామంలో ప్రజాసంఘాల కార్యాలయాన్ని ఆదివారం విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నర్సింహరావు ప్రారంభించారు. సీనియర్ సీపీఎం నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు అధ్యక్షతన ప్రారంభ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిం హరావు మాట్లాడుతూ అభ్యుదయ విజ్ఞానం, అందించేందుకు ఈభవనం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బాబూరావు, చీర్ల పుల్లారెడ్డి, పి.కన్నారావు, కోర్ని అప్పారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

మానవత భవన నిర్మాణానికి రూ.1,01,116 విరాళం

పెదపాడు: అప్పనవీడులోని మానవత భవన నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేశారు. విశ్రాంత ఎస్సై బాణాల నర్సింహరావు, సత్యవతి దంపతులు రూ.1,01,116, రెడ్డి వీర రాఘవరావు రూ.3,100 సంబంధిత నగదును మానవత చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు చేతుల మీదుగా అధ్యక్షుడు సుభాచారికి దాతలు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు పాల్గొన్నారు. ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాల నిర్వహణార్థం విశ్రాంత ఎస్సై బాణాల నర్సింహరావు, సత్యవతి దంపతులు రూ.4వేలు విరాళం అందించారు.

వైభవంగా కోట్లమ్మ జాతర



కోట్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: నారాయణపురం గ్రామ దేవత కోట్లమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆదివారం పాల్గొన్నారు. గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసుబాబుకు ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు వాసుబాబు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మరడ మంగరావు, ఉప సర్పంచి అడపాశ్రీను, పాతూరి శ్రీనివాసరావు, గోలి రామారావు, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు పాల్గొన్నారు.

నేడు కైకరంలో గడపగడపకు..

ఉంగుటూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 4గంటలకు కైకరంలో నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికార్లు పాల్గొనాలని కోరారు.

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

భీమడోలు: బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసరావు అన్నారు. గుండుగొలనులో ఆదివారం బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జనగణనలో సమగ్ర కుల గణన అనే అంశంపై ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శ్రీశయన సంక్షేమ జిల్లా అధ్యక్షుడు పట్నాల వెంకటేష్‌బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబాటు తనాన్ని చవిచూస్తున్నారన్నారు. జాతీయ స్థాయి జనగణనలో బీసీల జనాభా లెక్కించేందుకు బీసీ జనగణనకు కేంద్రం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలంతా ఐకమత్యంతో ఉండి హక్కులను సాధించుకునేందుకు ఉద్యమం చేయాలన్నారు. అక్టోబర్ 10న ఏలూరులో జిల్లా స్థాయి ప్రతినిధుల సభ జరుగుతుందని, అనంతరం రాష్ట్ర స్థాయిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల వెంకట లక్ష్మీ, కొండబాబు, ఏ.త్యాగరాజు, కె.యుగంధర్, కట్టా శ్రీనివాస్, పవన్‌కుమార్, కాబోతుల సోమేశ్వరరావు, దోకల మురళీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు.. విజయానికి సోపానాలు

- పంచాయతీ ఉప ఎన్నికలలో వైఎస్సార్ సీపీ హవా
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



తలారి వనజ, 1వార్డు మెంబరు రాజుపేట



వడ్లమూడి మరియమ్మ 4వార్డు, రాజుపేట



చింతల ఆనంద్, 9వార్డు, వసంతవాడ



బట్టు స్వరూపరాణి 7వార్డు, అప్పనవీడు



గినిపల్లి సోమేశ్వరమ్మ, 8 వార్డు, పెదపాడు



బూరాడ సోమేశ్వరి 10వార్డు, పాతముప్పర్రు



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న గుడివాకలంక 8 వార్డు మెంబర్ అయ్యప్పమణిరాజు



చింతపల్లి నాగరాజు, 3వ వార్డు, తాళ్లగోకవరం



చాబత్తుల మరియమ్మ, 5వ వార్డు,ఆముదాలపల్లి



జంకన నాగ ప్రసాద్, 12వ వార్డు, చిననింద్రకొలను



గణసల రాధ, 2వ వార్డు, తోకలపల్లి

పెదపాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారని, అవి ప్రతి ఎన్నికలలో విజయానికి సోపానాలుగా ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పథకాలు పొందిన ప్రజలు పంచాయతీ ఉప ఎన్నికలలో వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని వీరమ్మ కుంట సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. నాయకులు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయడంతో విజయం వరించిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిని కాంక్షించిన ఓటర్లు వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 50వేలకు పైగా ఓట్ల ఆధిక్యత సాధించి తీరుతామని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ఓటర్లు ఎవరూ వారిని నమ్మలేదన్నారు. కార్యకర్తలు, నాయకులు సమష్టి కృషి ఫలితంగానే ఈ విజయాలు వరించాయన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులను ఆమె అభినందించారు.

తాళ్లగోకవరం వైఎస్సార్ సీపీ హవా

పెదవేగి : మండల వ్యాప్తంగా నిర్వహించిన పంచాయతీ ఉప ఎన్నికల్లో తాళ్లగోకవరంలో అధికార వైఎస్సార్ సీపీ హవా కొనసాగింది. ఎన్నిక అనంతరం ఎంతో ఆతృతతో ఎదురుచూసిన నేతలను విజయం సునాయాసంగా వరించింది. తాళ్లగోకవరం 3వ వార్డు మెంబర్ స్థానానికి వైఎస్సార్ సీపీ తరుపున చింతపల్లి నాగరాజు పోటీ చేశారు. ప్రత్యర్థి టీడీపీకి చెందిన దంపనబోయిన జ్యోతి పోటీచేయగా 25 ఓట్ల మెజారిటీతో నాగరాజు విజయం సాధించారు. అనంతరం గ్రామంలో భారీ ఊరేగింపుతో నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు విజయోత్సాహంతో ఆదివారం సందడి చేశారు.

వైఎస్సార్ సీపీకి మద్దతుగా కొల్లేరు ప్రజలు

ఏలూరు రూరల్: కొల్లేరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ హవా కొనసాగుతోంది. గత ఎన్నికల మాదిరిగానే పంచాయతీ ఉప ఎన్నికల్లో సైతం కొల్లేరు గ్రామ ప్రజలు వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థికి విజయం కట్టబెట్టారు. ఏలూరు మండలంలో ఆగస్టు 14న పంచాయతీ ఉప ఎన్నికలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎన్నికల అధికారులు కలకుర్రు, గుడివాకలంక పంచాయతీల్లో రెండు వార్డు సభ్యుల ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేశారు. గుడివాకలంక 8 వార్డు సభ్యుడిగా వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి సైదు అయ్యప్పమణిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గ్రామస్తులు ఎవ్వరూ టీడీపీ తరపున నామినేషన్ వేయలేదు. కలకుర్రు పంచాయతీ 8 వార్డు ఎస్సీలకు కేటాయించినా ఆ వర్గానికి చెందిన వారు గ్రామంలో నివసించకపోవడం వల్ల, ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఫలితంగా ఈ గ్రామంలో రెండోసారి సైతం వార్డు సభ్యుడి ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది.

నిడమర్రు మండలంలో

నిడమర్రు: పంచాయతీ ఉప ఎన్నికల్లో నాలుగు గ్రామాలకు సంబంధించి 4 వార్డుల్లో 3 వార్డుల్లో వైసీపీ బలపర్చిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆముదాలపల్లి 5వార్డుకి చాబత్తుల మరియమ్మ , చిననింద్రకొలను 12 వార్డుకి జంకన నాగ ప్రసాద్, తోకలపల్లి 2వ వార్డుకి గణసల రాధ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెదనింద్రకొలనులో వైసీపీ బలపరిచిన అభ్యర్థి అచ్యుత వెంకట సత్యవతిపై జనసేన బలపర్చిన అభ్యర్థి గంధం వెంకట పుల్లారావు 32 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

పెదవేగి : ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పెదవేగి మండలం కూచింపూడిలో కరపత్రాలతో ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇఫ్టు అనుబంధ ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీను పెదవేగి మండలం అధ్యక్షుడు పెద్ది శెట్టి గంగరాజు మాట్లాడుతూ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాల సమస్యలను పరిష్కరించాలని, మూతపడిన సంక్షేమ బోర్డును తెరిపించాలని డిమాండ్లతో కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. గంగిరెడ్డి గంగాధర్, బూబత్తుల శ్రీనివాస్, పెద్ది శెట్టి పవన్, చిట్టూరి కొండబాబు, రామానుజం రవి పాల్గొన్నారు.

పుస్తకాలు చదవడంతో జ్ఞానం వృద్ధి

పెదవేగి : ప్రతి విద్యార్థి ఎప్పుటికప్పుడు పుస్తకాలు చదువుతూ ఉంటే జ్ఞానం వృద్ధి చెందుతుందని పెదవేగి గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్ అన్నారు. పెదవేగి శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మా కిష్టం కార్యక్రమాన్ని గ్రంథపాలకుడు విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిత్యం గ్రంథాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పుస్తక పఠనంతో ఉన్నత లక్ష్యాలను చేరుకున్న ప్రముఖుల జీవిత చరిత్రలను అరుణ్‌కుమార్ విద్యార్థులకు తెలియజేశారు.

మరోసారి వైఎస్సార్ సీపీ హవా



మాట్లాడుతున్న పుప్పాల వాసుబాబు

గణపవరం: స్థానిక ఉప ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ప్రజలు మరోసారి బ్రహ్మరథం పట్టారని, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వైనాట్ 175 అన్న ముఖ్యమంత్రి పిలుపు నిజం కాబోతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉందన్న విషయం స్పష్టమైందన్నారు. ఎన్నికలు జరిగిన జిల్లాలలో 90 శాతం స్థానాలను వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థులే విజయం సాధించడం దీనికి నిదర్శనమన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో మొత్తం 9 పంచాయతీ వార్డులకు ఉప ఎన్నికలు జరుగగా వీటిలో 6 స్థానాలను వైఎస్సార్ సీపీ సానుభూతి పరులు గెలుచుకున్నారని అన్నారు. గణపవరం 12 వార్డు, పత్తేపురం 12 వార్డు, ఆముదాలపల్లి 5 వార్డు, తోకలపల్లి 2 వార్డు, కాకర్లమూడి 1 వార్డు, ఉంగుటూరు పదో వార్డు స్థానాలను వైఎస్సార్‌సిపి బలపర్చిన అభ్యర్థులు గెలుచుకున్నారని అన్నారు. మూడు స్థానాలలో స్వల్ప తేడాతో తమ పార్టీ బలపర్చిన అభ్యర్థులు ఓటమి చెందారని, దీనికి పలు కారణాలు ఉన్నాయన్నారు. గెలుపుపై తమ పార్టీ శ్రేణుల అతి ధీమా, ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలు, భారీ ఎత్తున నగదు, చీరలు, స్టీలు పాత్రలు వంటివి పంపిణీచేసి ఓటర్లను ప్రభావితం చేయడంతో స్వల్ప తేడాతో ఆ స్థానాలు చేజారాయన్నారు. ఓటమికి కారణాలను విశ్లేషించుకుని, భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా సరిదిద్దుకుంటామని తెలిపారు. 3 స్థానాలను అతిస్వల్ప ఓట్లతేడాతో గెలిచిన ప్రతిపక్ష పార్టీలు ఏదో జరిపోతుందంటూ గొప్పలకు పోతున్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్నసంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు ఉండబట్టే గత అసెంబ్లీ ఎన్నికలకు మించిన ఓట్లశాతంతో 90 శాతం పైగా స్థానాలను తమ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు కట్టబెట్టారని వాసుబాబు పేర్కొన్నారు. నాలుగు మండలాల పార్టీ కన్వీనర్లు సంకు సత్యకుమార్, దండు రాము, మరడ మంగారావు, రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సలహాసంఘం చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం.. సీఎం సహాయ నిధి



రూ.10 లక్షల ఎల్‌ఓసీని బాధిత కుటుంబానికి అందిస్తున్న ఎమ్మెల్యే, ఇతర నాయకులు

పెదవేగి : అరుదైన ఆరోగ్య సమస్యతో వైద్యానికి స్తోమత లేక అతలాకుతలం అవుతున్న ఓ కుటుంబాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అపన్నహస్తం అందించి ఆదుకున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నానని, సాయం చేసి ఆదుకోవాలని పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి చెందిన గురజా కనకదుర్గారావు స్థానిక నాయకులతో కలిసి ఇటీవల ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి విన్నవించారు. సమస్య తీవ్రత తెలుసుకున్న వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్లో గురజా కనకదుర్గారావు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స, వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.10 లక్షలు ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఆదివారం కొండలరావుపాలెం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు సంబంధిత పత్రాలను అందజేశారు. తక్షణం స్పందించి ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి కనకదుర్గారావు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు, విజయరాయి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌తో తక్షణమే సమస్యల పరిష్కారం

పెదవేగి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ఏర్పాటుచేసి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దెందులూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జోరు



కాళ్ల నాగలక్ష్మి శివాజీ



రాయినాగమణి

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో వార్డు ఉప ఎన్నికల్లో అధికంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. అలాగే ఏకగ్రీవాల్లో కూడా సత్తా చాటారు. ఉంగుటూరు పదో వార్డుకి కాళ్ల నాగ లక్ష్మీ శివాజీ (వైఎస్సార్ సీపీ) ఏకగ్రీవం కాగా, కాకర్లమూడి 1వార్డుకి రాయి నాగమణి (వైఎస్సార్ సీపీ) పోటీలో గెలుపొందారు. ఆముదాలపల్లి 5వ వార్డుకి చాభత్తుల మరియమ్మ (వైఎస్సార్ సీపీ), చిననింద్రకొలను 12వ వార్డుకి జానకన నాగప్రసాదు(వైఎస్సార్ సీపీ), తోకలపల్లి రెండో వార్డుకి గంటశాల రాధ (వైఎస్సార్ సీపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆయిల్‌పామ్ రైతులకు సాంకేతిక తోడ్పాటు



ఆయిల్‌ఫామ్ తోటలో అధికారులు రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: భారతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా సంస్థ ఆయిల్ పామ్ రైతులకు పంట సాగు, ఉత్పత్తి, సాంకేతిక పద్ధతులపై పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తుందని అస్సాం, త్రిపుర, కేరళ, తెలంగాణ, ఆంధ్రాకు చెందిన భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ శిక్షణాధికారులు అన్నారు. ఆదివారం మండలంలోని చల్లచింతలపూడిలో ఆయిల్‌పామ్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. సాగులో మెళకువలు, మొక్కలు నాటడం, మొదటి మూడేళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సాగులో ఖర్చు, నికర ఆదాయం రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాగులో మొదటి మూడేళ్లలో వేయగల అంతర పంటలు సాగు పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎదిగిన తోటల్లో పండించదగ్గ పంటల వివరాలు రైతులను ప్రాంతాల వారీగా అడిగి తెలుసుకున్నారు.

నిధుల దుర్వినియోగంపై న్యాయం చేయాలి



వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కట్టా ఏసుబాబు, పులిపాటి శ్యామలాదేవి తదితరులు

దెందులూరు: స్థానిక పంచాయతీలో నిధుల దుర్వినియోగం విచారణపై రెండు నెలలు గడుస్తున్నా జిల్లా అధికారులు న్యాయం చేయకపోవడం బాధాకరమని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు అన్నారు. ఆదివారం దెందులూరు డాక్టర్ వైఎస్సార్ జగనన్న బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ విగ్రహం వద్ద ఏసుబాబు, దెందులూరు ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, ఎంపీటీసీలు పులిపాటి ఆనంద్, తోట విజయకుమారి అజిత్, విద్యావిభాగం దెందులూరు మండల అధ్యక్షుడు వన్నెకూటి సుందరం, వైఎస్సార్ సీపీ నాయకులు వన్నెకూటి రాజు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు నిధుల దుర్వినియోగానికి సంబంధించి రికార్డులు సీజ్ చేసి తీసుకువెళ్లి రెండు నెలలు కావస్తున్నా నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజల ధనం ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు అకౌంట్లలోకి వెళ్లిందని, పన్నులు ట్రెజరీకి పూర్తిస్థాయిలో జమ చేయలేదని, దీనిపై రికార్డులు లేవని జిల్లా అధికారులే చెబుతున్నారని వారన్నారు. పంచాయతీలో రికార్డుల సీజ్, ఇతర అంశాలపై ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి వివరించామని వారు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



భీమడోలులోని ప్రధాన రహదారి డివైడర్లపై మొక్కలు నాటుతున్న నాయకులు



భీమడోలు పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించి సన్మానిస్తున్న దృశ్యం

భీమడోలు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భీమడోలు జెడ్పీటీసీ సభ్యులు తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సమితి ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం భీమడోలు మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమడోలులోని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల అధ్యక్షుడు వట్టి సుగుణాకరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా భీమడోలు జెడ్పీటీసీ సభ్యులు తుమ్మగుంట భవానీ రంగ, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు, జిల్లాల శాంతిరథాల కమిటీ చైర్మన్ అప్పక రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. తద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అలాగే ప్రజలు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీలోని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్, మానవత మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, ప్రతినిధులు టీవీ ఉమామహేశ్వరరావు, పచ్చా వెంకటేశ్వరరావు, చిలపర్తి రామారాయుడు పాల్గొన్నారు.

కొల్లేరు గ్రామాల్లో కాంక్రీట్ రహదారులు

- రూర్బన్ నిధులతో రూ.2.91 కోట్ల నిధుల విడుదల
- 28న టెండర్ల ప్రక్రియ చేపట్టనున్న అధికారులు



కొక్కిరాయిలంకలో రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ, సర్పంచ్, వైఎస్సార్ సీపీ నేతలు

ఏలూరు రూరల్ : రూర్బన్ పథకం ద్వారా ఏలూరు మండలం, దెందులూరు నియోజకవర్గంలోని 15 గ్రామాలకు కొత్త కళ రానుంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.2.91 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో అధికారులు గ్రామాల్లో మారుమూల ప్రాంతాలకు సైతం సీసీరోడ్లు వేయనున్నారు. ఇందుకోసం ఈ నెల 28న ఆన్‌లైన్ విధానంలో టెండర్లు పిలవనున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు పనులు వేగవంతం చేస్తారు. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకాన్ని టీడీపీ నాయకులు అటకెక్కించారు. నాటి ప్రభుత్వం, పచ్చనేతలు పట్టించుకోలేదు. ఏలూరు నగర కార్పొరేషన్‌లో విలీనమైన 7 గ్రామాల్లో ఈ పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. నేడు రూర్బన్ పథకం అధికారులు కొల్లేరు గ్రామాల్లో చేపడుతున్నారు. చాటపర్రు, మాదేపల్లి, కాట్లంపూడి, జాలిపూడి, మల్కాపురంతో పాటు కొల్లేరు గ్రామాల్లో రూ–అర్బన్ పథకం అమలు కానుంది. అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ పథకాలను పూర్తి చేయడమే పథకం ముఖ్య ఉద్దేశం. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం క్రిటికల్ గ్యాప్ ఫండ్ (సీజీఎఫ్) పేరుతో ఈ నిధులు విడుదల చేస్తోంది. ఈ మొత్తం నిధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 70.30 నిష్పత్తి ప్రకారం నిధులు సమకూర్చాయి. నేడు ఈ నిధులన్నీ సీసీ రోడ్ల అభివృద్ధికి కేటాయించారు.

పనుల నిర్ధారణ

ఏలూరు రూరల్ : ఇప్పటికే అధికారులు గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను నిర్ధారించారు. ఇందులో గుడివాకలంక, మొండికోడు, చాటపర్రు, జాలిపూడి, ప్రత్తికోళ్లలంక, కోటేశ్వరదుర్గాపురం, పైడిచింతపాడు, మాదేపల్లిలో 35 రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని గుర్తించారు. ఇవన్నీ బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికంగా నివసిస్తున్న ప్రాంతాలు. అయితే ఇప్పటికే ఈ గ్రామాల్లో కొన్ని రోడ్లు అభివృద్ధి కావడం వల్ల, వీటి స్థానంలో మరికొన్ని రోడ్లు జత చేయాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

మౌలిక వసతులు మెరుగవుతాయి



ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచనలతో 15 గ్రామాల్లో రూర్బన్ నిధులతో సీసీ రోడ్డు పనులు అధికారులు చేపట్టనున్నారు. ఈ పనుల వల్ల గ్రామాల్లో బురదమయమైన రోడ్లు అభివృద్ధి బాట పడతాయి. దీనివల్ల పేదలకు రవాణ సౌకర్యంతో పాటు వాహనచోదకులు, పాదచారుల రాకపోకలు సులువు అవుతాయి. దెందులూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో అర్బన్ వసతులు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కొఠారు కృషి చేస్తున్నారు. – పెన్మత్స శ్రీనివాసరాజు, ఎంపీపీ

ఎన్నడూ లేని అభివృద్ధి



గతంలో ఎన్నడూ కొల్లేరు గ్రామాల్లో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాల్లేవు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేశారు. అందువల్లనే అధికారులు తాగునీటి ట్యాంకులు, పైప్‌లైన్లు, రోడ్లు మౌలిక వసతుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కొల్లేరు గ్రామాల్లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోంది. – ముంగర సంజీవ్‌కుమార్, పైడిచింతపాడు

రాట్నాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

పెదవేగి : రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ వారం అమ్మవారికి పూజా టికెట్లపై రూ.36,490 విరాళంపై రూ.38,664, లడ్డూ ప్రసాదంపై రూ.34,800, ఫోటోల విక్రయంతో రూ.4,535, మొత్తం రూ.1,14,489 ఆదాయం లభించిందని దేవస్థాన చైర్మన్ చల్లగొళ్ల వెంకటేశ్వరరావు చెప్పారు.